# మానవత్వం

-రేగులపాటి విజయలక్ష్మి

ఆరోజు ఆదివారం. తెల్లవారు జామున నాలుగు గంటలకే నిద్ర లేచింది నళిని. ఇంట్లో పని చేసుకుని స్నానం చేసేసరికి ఐదు గంటలైంది. తొమ్మిది గంటలకు సిరిసిల్లలో తన అన్నయ్యగారి బావమరిది కొడుకుది పెళ్లి ఉన్నది. తొందరగా వెళ్లాలని తెగ ఆరాటపడుతోంది. తన భర్త సదాశివను నిద్రలేపింది తొందరగా స్నానం చేసి తయారవ్వమని.

నిద్రకళ్లను నులుముకుంటూ లేచాడు సదాశివ. పళ్ళు తోముకుని స్నానం చేశాడు. పాలబ్బాయి ఇంకా రాలేదు. రాత్రి ఉంచిన పాలతో చాయ్ చేసింది.

చక్కటి జరీ పట్టుచీర కట్టుకుని, నగలు పెట్టుకుంది. మెడలో కెంపుల సెట్టు, చెవులకు మ్యాచింగ్, చేతులకు బంగారు గాజులు, కంకణాలు, కాళ్లకు బంగారు గొలుసులు అంతా కలిసి ఇరవై ఐదు తులాల బంగారం పెట్టుకుంది. సదాశివ చక్కటి సూట్ వేసుకుని చేతికి బ్రాస్‌లెట్, ఉంగరం, మెడలో గొలుసు వేసుకున్నాడు.

కరీంనగర్ రామ్‌నగర్ బస్టాండుకు వచ్చేసరికి ఏడు గంటలు దాటింది. అయ్యో! నాన్‌స్టాప్ బస్సు ఇప్పుడే పోయింది అన్నారు. అటు ఇటూ పచార్లు చేస్తూ అసహనంగా తిరుగుతున్నారు. తొందరగా వెళ్లాలి. పెళ్లికి బంధువులంతా వస్తారు. అందరితో మాట్లాడితే తృప్తిగా ఉంటుంది. ముఖ్యంగా అమ్మా నాన్న వస్తారు. పెళ్లి అయిన తరువాత మార్చుకోవ దానికి ఇంకొక చీర కవరులో పెట్టుకుని తెచ్చుకుంది.

మరో నాన్‌స్టాపు బస్సు అరగంట తరువాత వచ్చింది. హడావిడిగా ఎక్కి కూర్చున్నారు. అదివరకే చాలాసీట్లు నిండిపోయాయి. వెనుక సీటులో కూర్చున్నారు. ముందు సీటు అయితే బాగుండును. వెనుక సీటు ఎత్తేస్తుందని గునిసింది నళిని. ఇంతలో ఒక ముసలవ్వ చేతిలో మూట పట్టుకొని ఎక్కింది.

"ఎక్కడికి అవ్వా" అన్నాడు కండక్టర్.

"సిరిసిల్లకయ్యా" అంది ముసలవ్వ.

"మెల్లగా పోయి వెనుక సీటులో కూర్చో" అన్నాడు కండక్టర్.

"అట్లాగే అయ్యా" అని ఆ మూట పట్టుకునిపోయి నళిని పక్కన ఖాళీగా ఉన్న సీటులో కూచుంది.

నళినికి ఆ ముదుసలి పక్కన కూర్చోవడం ఇష్టం లేదు. ఒకటే చెమట కంపు. స్నానం కూడా చేయనట్లుంది.

"కొంచెం దూరం జరుగు" అంది నళిని.

"అయ్యో! ఏమంటుకపోతుంది బాంచన్" అంది ముదుసలి.

ఇక మారు మాట్లాడకుండా కూర్చుంది నళిని.

"ఏం పెద్దవ్వా! ముల్లెవాటగనే తీసుకపోతున్నవు. ఏమున్నయందులో" అన్నాడు టికెట్లు ఇస్తూ కండక్టర్.

"నా అల్లుడు నెల రోజుల కింద దుబాయి పోయిండు. ఆదేశపోల్లు ఎల్లగొట్టింద్రట. ఆపస్ అచ్చిండు. చూసివస్తనని పోతున్న. పొల్లగాల్లకు అప్పాలు పట్టుకపోతున్న" అన్నది ముసలవ్వ.

"అవునవ్వ! దుబాయి పోయినోళ్లు చాలామంది వాపస్ వస్తున్నరు. చేసిన అప్పులు తీర్చలేక నానా

## దంత విలాపం

పాలపండ్లు రాకముందే
పాల ఐస్‌క్రీములు, చాక్‌లెట్లు
చిన్నా పెద్దా నమిలే గుట్కాలు
'రాంప్యారీ' జర్దాకిళ్ళీలు/పొగాకు చుట్ట, బీడి సిగరెట్టు
అందమైన దంతాలకు కాదు చేటు
ఆ తరువాత పుప్పిపన్ను తెచ్చే పాట్లు
తెలుసుకోలేని పొరపాట్లు
దానిమ్మ గింజల్లా మెరిసే దంతాలు
సుందరాంగుల నగుమోముకిచ్చే కొత్త అందాలు-
గారపట్టిన దంతాలు
ఊగిసలాడే దంతాల విలాపాలు
జీర్ణింప చేయలేని దంతాలు
నమలేవరకు అష్టకష్టాలు-
వారానికోమారు వెడతారే
నారీమణులు బ్యూటిపార్లర్లకు
మరి మాగతిని పట్టించుకోరు/ఒక్కరూ ఏ ఒక్కరు
'రక్షో రక్ష రక్షతి' / మీరు దంతాలను రక్షిస్తే
మీ అనారోగ్యము నుండి అవి రక్షిస్తాయి.

-కొలనుపాక మురళీధరరావు

ఇబ్బంది పడుతున్నరు" అన్నాడు అందులో ఒక పెద్దమనిషి.

"నేనే ముప్పయివేల అప్పు ఇప్పించిన ఎట్లా

## డప్పులవాళ్లు

**ధం** ధమా ధం, ధం ధమా ధం
తన్మయత్వం ఉత్సాహంతో
డప్పులు మోగిస్తున్నారు డప్పులవాళ్లు
లయబద్ధమైన వారి నాదం పరిసరాలను మత్తెక్కిస్తుంది
అవును, అది ఎన్నికల్లో నిలబడ్డ నాయకుని ఊరేగింపు
గెలవక మునుపే
అతని మెడలో పూలమాలలు వేలాడుతున్నాయి
సింగడు-రంగడు జైజై ధ్వానాలు చేస్తున్నారు.

ధం ధమా ధం, ధం, ధమా ధం
ఉల్లాసంగా మైమరచి వాళ్లు డప్పుకొడుతున్నారు...
ఆ నాయకుని గెలుపులో వాళ్లు పాల్గొంటున్నట్టు,
నాయకుని ప్రత్యర్థిని సవాలు చేస్తున్నట్టు.

మరునాడు
ప్రత్యర్థి ఎన్నికల ఊరేగింపు బయలుదేరింది
అక్కడా ఈ డప్పులవాళ్లే
అదే తన్మయత్వం-అదే ఉత్సాహంతో డప్పు కొడుతున్నారు.
నేను దగ్గరలో నిలబడ్డ వ్యక్తితో ఈ విషయమే అన్నాను
అతనన్నాడు-
"వీళ్లు కేవలం డప్పులవాళ్లు
ఎవరు డబ్బులిస్తే
వాళ్లకోసం, వాళ్లవారిగా లీనమై ఉత్సాహంగా డప్పుకొడతారు
తర్వాత వెళ్లిపోతారు తమ తమ ఉదాసీనపు లోకానికి
వాళ్ల డప్పులు నిద్రిస్తాయి మౌనంగా
ఏ నాయకుడు గెలిచినా, ఏ నాయకుడు ఓడినా
వాళ్లకి ఒరిగేదేముంది?"
అది విని నేను డప్పులవాళ్లవైపు చూశాను
వాళ్ల ముఖాలు 'అద్దాలు'గా తోచాయి నాకు
వాటిల్లో తారసపడసాగాయి అన్ని ముఖాలు-
గ్రామాల నుంచి పట్టణవాసులందరివి.

**-హిందీమూలం: శ్రీరామ్ దరశ్ మిశ్ర**
**అనువాదం: డా॥ వెన్నా వల్లభరావు**

కట్టుడో సమజైతలేదు" అంది ముసలవ్వ.

"బిడ్డ దగ్గర ఉంటవ అవ్వా!" అని అడిగాడు ఎదురు సీటులో కూర్చున్న వ్యక్తి.

"లేదయ్యా! రాత్రి బండికి వస్తా. ఇక్కడ నాకు బర్రెలు ఉన్నాయి. పాలు పిండాలే. వాడికెలు పోసి రావాలే" అంది అవ్వ.

"కదలకుండా కూర్చో" అంది నళిని ముసలవ్వ నుద్దేశించి.

"అయ్యో! నాకు నడుము నొప్పి అవ్వా! కుదురుగా కూచోలేను" అంది ముసలవ్వ.

"పోయి పోయి నా దగ్గరనే కూర్చోవల్నా!" అని మెల్లగా గొణిగింది నళిని.

"జర గొంచేపు సైసు దిగిపోత" అంది నవ్వుతూ ముసలవ్వ.

"మేము దిగకపోతే ఇందులోనే కూసుంటమా" అంది రుసరుసలాడుతూ నళిని.

"అమ్మాయికి కోపమెక్కువ" అని నవ్వింది అవ్వ.

"నీ అందానికి నవ్వొకటి" అనుకుంది నళిని.

❍ ❍ ❍

పెళ్లి పిల్లవాన్ని ఎదురుక రావడానికి పోతున్నారు. బంధువులంతా చేరుకున్నారు. నళినికి అమ్మా నాన్నను చూడగానే ముఖం వికసించింది. వియ్యాలవారు పెట్టిన టిఫిన్ తిని పెండ్లి మంటపంలో కూర్చున్నారు నళిని వాళ్లు. పిల్లవాన్ని ఎదురుక వచ్చారు. కాళ్లు కడిగే కార్యక్రమం జరుగుతోంది.

నళిని మాటకారి, చొరవ మనిషి. బంధువులను పేరు పేరున పలకరిస్తున్నది. నళిని ఫ్రెండ్ సుధ కూడ ఈ పెళ్లికి వచ్చింది.

"ఏమే నళిని! నీవు పెళ్లి చేసుకున్నా ఏమి మార లేదే? అదే చిలిపితనం. అందరిని నీవు మాట్లాడించు దేనా? నిన్ను ఎవరైనా మాట్లాడిస్తారేమో చూద్దాం. కొద్దిసేపు మౌనంగా కూర్చో" అంది సుధ.

"హాయ్ వదినా!" అని లేవబోతున్న నళినిని బలవంతంగా కూర్చోబెట్టింది సుధ.

"ఎవరు పలకరిస్తే ఏమి లేవే! మనం ఫంక్షనుకు వచ్చేది హాయిగా నవ్వడానికి, కబుర్లు చెప్పుకోవడానికి, కష్ట సుఖాలు ముచ్చటించుకోవడానికి" అంది నళిని.

"సుధా! కరీంనగర్ వచ్చినప్పుడు మా ఇంటికి రావే" అంది నళిని.

"సరే! అలాగే వస్తాను" అంది సుధ.

"వస్తాను.. వస్తాను అంటావు రానే రావు" అంది

నళిని.

"పెళ్లయిన తరువాత ఫ్రీగా తిరగడం కుదురుతుందా? ఏవో బాధ్యతలు ఉండనే ఉంటాయి" అంది సుధ.

"అప్పుడే ఆరిందాలాగా మాట్లాడుతున్నావు" అంది నళిని.

"నీకేమే ఒక్కడు ఉన్న ఇంట్లో పడ్డావు. నీకే బాధ్యతలు లేవు" అంది సుధ.

"నాకు తోటికోడండ్లు, ఆడపడచులు ఉన్న ఇల్లు. అందరి మన్ననలు పొందుతూ తలలో నాలికలాగ ఉండాలి" అంది మళ్లీ సుధ.

"ఉమ్మడి కుటుంబంలో సుఖం ఉంటుంది. కష్టం ఉంటుంది" అంది నళిని.

వీరు మాట్లాడుకుంటూ ఉండగనే మంగళసూత్ర ధారణ జరిగిపోయింది. వధూవరులపై అక్షింతలు చల్లి భోజనాలకు వెళ్లారు. పలురకాల వంటకాలతో తృప్తిగా భోజనం ముగించారు.

అందరి భోజనాలు అయిన తరువాత వియ్యంకురాలికి వందనం చేశారు. బ్రష్‌పై పేస్టు పెట్టి ముఖం కడిగించారు. పౌడర్, కాటుక, బంగారం బొట్టుబిళ్ళ పెట్టారు. రెండు జడలు వేశారు. కొత్త చీర కట్టించారు. రోల్డుగోల్డు పాపటసేరు, నల్లపూసల దండ వేశారు. పూజ సామగ్రి తెచ్చి పూజ చేయించారు. చక్కెరతో చేసిన వివిధ వస్తువులు ఇచ్చారు. జోకైన సాంప్రదాయం. కలకాలం జ్ఞాపకం ఉంచుకోవలసిన తీపి గురుతులు.

పిల్లనప్పగించారు. అలనాడు సీతాదేవిని అప్పగించినప్పుడు పాడిన పాటను శ్రావ్యమైన గొంతుతో పాడింది సరోజ. అందరూ కంట తడిపెట్టుకున్నారు. పెళ్లివారు వెళ్లిపోవడానికి బస్సులో కూర్చున్నారు. వధూవరులు కారులో కూర్చున్నారు.

నళిని, సదాశివ కరీంనగర్ రావడానికి బస్టాండుకు వచ్చి బస్సు ఎక్కారు. ప్రొద్దున వాళ్లతో పాటు ప్రయాణం చేసిన ముసలవ్వ మళ్లీ ఇదే బస్సు ఎక్కింది. ఎక్కడా చోటులేక నళిని ప్రక్కకు కూర్చున్నది.

"మళ్లీ నా వెంటనే పడింది" అనుకుంటూ ముఖం చిట్లించుకున్నది నళిని.

చీకటి పడింది. బావుపేట దాటగానే బస్సు ఆగిపోయింది. అందరూ భయపడుతున్నారు. నలుగురు వ్యక్తులు లోపలికి ఎక్కారు. "ఎవ్వరూ కదలకండి. కదిలితే కాల్చిపారేస్తాం" అంటున్నారు. ఇద్దరి చేతుల్లో తుపాకులున్నాయి.

దోపిడీ దొంగలని అర్థమైంది. నళిని భయపడుతోంది. మొన్ననే దెబ్బయి వేలు పెట్టి కెంపుల పెట్టు కొనుక్కున్నది. అందరికీ చూపించాలని పెళ్లికి పెట్టుకొచ్చింది.

అవ్వ చాలా తెలివైనది. "బిడ్డా! నీ మెడల ఉన్న నగలు తీసి ఇట్లా ఇయ్యి" అంది.

నళిని మారు మాట్లాడకుండా తీసి అవ్వకిచ్చింది.

అవ్వ మూట విప్పి ఒక బట్టలో ఆ నగలు పెట్టింది. తన మెడలో ఉన్న గిల్టు నగ నళిని కిచ్చింది. పెళ్లికాని పిల్లలాగ ఉన్నది నళిని.

సదాశివ తన మెడలో ఉన్న గొలుసు, ఉంగరం, బ్రాస్‌లెట్ తీసి ముందరి సీటుకు రంధ్రం ఉంటే అందులో పెట్టాడు.

"ఓ ముసలిదాన! ఏమి సదురుతున్నవు?" అన్నాడొకడు.

"నస్యపు డబ్బా కిందపడితే తీసుకుంటున్న బాంచెన్" అంది అవ్వ.

ఆ అగంతకులు అందరి దగ్గర దోచుకుంటూ వెనక కూర్చున్న నళిని దగ్గరకు వచ్చారు. ఆమె దగ్గర ఐదు వందల రూపాయలు దొరికాయి.

"ఆ మూటలో ఏమున్నాయి?" అన్నాడొకడు.

"పాత బట్టలు" అంది ముసలవ్వ వణికిపోతూ.

"గా ముసలిదాని దగ్గర ఏముంటాయిరా? అదీ మనలాంటిదే. పోనీ ఇడిసిపెడదాం" అన్నాడు అందులో ఒకడు.

"పోనీ చూద్దాం" అన్నాడు ఇంకొకడు.

"దాన్ని చూస్తే నీ అవ్వ యాది కస్తలేదురా? దాని దగ్గర ఏముంటయిరా? పోదాం పదా" అంటూ ఒకరి వెనుక ఒకరు వెళ్లిపోయారు. చెట్ల సందుల్లో మాయమయ్యారు.

సొమ్ము పోయిన వాళ్లందరూ ఏడుస్తున్నారు. పెళ్లిళ్ల సీజన్ కాబట్టి దొంగలకు బంగారం బాగానే దొరికింది.

అవ్వ మెల్లగా మూట విప్పి నగలు తీసి నళినికి ఇచ్చింది. ముందరి సీటు రంధ్రంలో ఉంచిన నగలు తీసుకున్నాడు సదాశివ.

నళిని సంతోషం పట్టలేక అవ్వను కౌగిలించుకుంది. అవ్వ వలన తన నగలు దక్కాయి. అవ్వ చెమట కంపు ఇప్పుడు గుర్తుకు రాలేదు.

తనని అసహ్యించుకున్నా కూడా అవ్వ మానవత్వంతో తనకు తోచిన సాయం చేసింది. ■